


## హోం వర్క్ చేయలేదని స్టూడెంట్స్‌ను చితకబాదిన హెచ్‌వోడీ

సంగారెడ్డి జిల్లా..హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ శివారులోని రత్నపురి ఇనిస్టిట్యూట్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. హోం వర్క్ చేయలేదన్న కారణంతో 15 మంది పాలిటెక్నిక్ విద్యార్థులను నూణ శివారెడ్డి విచక్షణారహితంగా కొట్టారు. ఈ దాడిలో విద్యార్థుల కాళ్లకు గాయాలయ్యాయి.








# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

మెదక్, మార్చి 12

జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలు ఏప్రిల్ 16న ముగియనున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 13,157 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 6,867 మంది బాలురు, 6,290 మంది బాలికలు ఉన్నారు. అలాగే ఏడుగురు ప్రైవేట్‌గా పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం జిల్లావ్యాప్తంగా 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రానికి ఒకరు చొప్పున 73 మందిని చీఫ్ సూపరింటెండెంట్‌గా, 73 మందిని డిపార్టుమెంట్ అధికారులను, 73 మందిని అదనపు డిపార్టుమెంట్ అధికారులను నియమించి వారి పర్యవేక్షణలో జరిగే పరీక్షలకు 700 మందిని ఇన్విజిలేటర్లను నియమించారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను అరగంట ముందు నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పరీక్షా సమయానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కూడా అనుమతించారు. 9.35 నిమిషాల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులను కూడా పరీక్షకు అనుమతిస్తారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు అభివృద్ధి

- గతంలో నాయకుల ఇల్లు పెరిగాయి పేదలకు మిగిలింది పేదరికము
- కొత్త పేదలకు ఇండ్లు, రెవెన్యూ డివిజన్ తూతూ మంత్రం గతం నేడు దానిని అధికారికంగా చేస్తాం
- మంచి నీరు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి ఆర్థిక సాయం
- మహంకాళి మాతను దర్శించుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు- గుడిలో ప్రత్యేక పూజలు పూజారుల దీవెనలు




రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 11:

గత ప్రభుత్వం పేదలకు ఇల్లు కనీసం ఇవ్వకుండా నాయకులే తమ తమ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల కోసం ప్రత్యేకంగా ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాకుండా వారికి అన్ని విధాల సహకరిస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు ఆయన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీలో అనేక సమస్యలపై కౌన్సిలర్లతో అధికారులతో చర్చ జరిపారు

మిగతా 4లో...

## నాకిష్టమైన ప్రాంతం ఖేడ్ అభివృద్ధినిధులు మంజూరులో ముందు వరుసలో ఉంటా ఎమ్మెల్యే పి సంజీవ్ రెడ్డి తో మంత్రి వివేక్ వెంకటస్వామి

**నారాయణఖేడ్ మర్చి 11 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల నిధుల మంజూరు కొరకు మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని సగృహంలో ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి బుధవారం కలిసి ఖేడ్ ప్రాంతశీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా కార్మిక శాఖ మంత్రి



ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి గడ్డం వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి నారాయణఖేడ్ నియోజకవర్గా అభివృద్ధి కొరకు నిధులు మంజూరు కొరకై కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నారాయణఖేడ్ ప్రాంతం అంటే నాకు ఇష్టమని అభివృద్ధి నిధులు మంజూరులో ముందు వరుసలో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## కల్హేర్: నారాయణ ఖేడ్- కడ్పల్ పిట్లం బస్సు పున ప్రారంభం బండారి సంతోష్ మ్మ సాయిలు.

**కల్హే ర్. 11.మార్చి. ప్రజా జ్యోతి..**నారాయణఖేడ్- కడ్పల్- పిట్లం



బస్సు సర్వీసును ఆర్టీసీ అధికారులు పునః ప్రారంభించారు. రహదారి బాగాలేని కారణంగా కల్హేర్ మండలం బీబీపేట్ వరకు కొనసాగుతున్న బస్సు సర్వీసును మళ్లీ తిరిగి పిట్లం వరకు నడపడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీబీపేట్ సర్పంచ్ బండారు సంతోషవ్వ సాయిలు కోరారు. బస్సు సక్రమంగా వచ్చేలా చూడాలని ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ప్రజలు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలనితెలంగాణ ఆర్టీసీ సంస్థకు చేదుడుగావాదుడుగా సహకరించాలని. ప్రవేట్ వాహనాలలో ప్రయాణం ప్రమాదకరమని బస్సు ప్రయాణం క్షేమమని ప్రత్యేక బస్సు ప్రయాణాన్ని చేయాలని బిబిపేట్ సర్పంచ్ బండారి సంతోషమ్మ సాయిలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పంచలేని జిల్లా అధికారులు

**» వెంకట్రావుపేట చౌరస్తా లో వెంటనే మెడికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బ్యాంక్ ఏర్పాటు చేయాలి**

**» ప్రజా సంఘాలు, పార్టీల డిమాండ్**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 11 :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని వెంకట్రావుపేట గ్రామ చౌరస్తా సుమారు 20 గ్రామ పంచాయితీలకు మెన్ అడ్డా. అక్కడ ప్రతి రోజు స్వచ్ఛమైన గిరిజన రైతులు కూరగాయలు అముతారు. 20 గ్రామాల ప్రజలకు కేంద్రంగా ఉన్న వెంకట్రావుపేట చౌరస్థ నర్సాపూర్ కౌడిపల్లికి మధ్యలో ఉన్నది. కానీ ఈ ప్రాంతంలో ప్రజలకు అవసరైన సేవలు అందడంలో మాత్రం పాతాళ లోకానికి దెగర్లో ఉన్నారు. ప్రజలకు ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే నర్సాపూర్ ఏరియా దవాఖానకు లేదా కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి వేలాలి. దీనిమూలంగా ప్రజలు, గర్భిణీ స్త్రీలు మెరుగైన వైద్యం అందడంలో తీవ్ర ఆలస్యం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంక్ ల కోసం వేళల్సి వస్తే కౌడిపల్లి, నర్సాపూర్ వేళల్సి వస్తుంది. దీనిమూలంగా దూరప్రాంతంలో ఉన్న గ్రామాలకు, తండా పంచాయతీ లలో ఉన్న ప్రజలు రోజంతా సమయం కేటాయించాల్సి వస్తుంది. ప్రతి నెల నెల డ్వాక్రా మహిళలు గ్రూప్ డబ్బులు కట్టడానికి అనేక ఇబ్బందులు ఎదురకొంటున్నారు. బ్యాంక్ వెంకట్రావుపేట లో ఏర్పాటు చేస్తే




రైతులకు, ప్రజలకు, మహిళలకు చాలా ఉపయోగం జరుగుతుంది.వెంటనే జిల్లా అధికారులు స్పందించి బ్యాంక్ సౌకర్యం కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలనీ సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, మాలమహానాడు సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు శివ ఊరట్ల , కాంగ్రేస్ పార్టీ మండల నాయకులు పాషా, మాలమహానాడు నాయకులు ఆనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు భిక్షపతి కోరారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ

**- మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**







**కౌడిపల్లి, మార్చి11 (ప్రజాజ్యోతి):**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై యువనేత కౌడ శ్రీనివాస్ గుప్తా తన సొంత నిధులతో విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ ను సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ తో విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నంత శిఖరాలను చేరాలని పదిలో విద్యార్థులు పదవ తరగతిలో 10/10 ఉత్తీర్ణత సాధించి కౌడిపల్లి పాఠశాలకు పేరు ముందంజలో ఉంచాలని సూచించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితా దేవి, ఉపాధ్యాయ బృందం సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్ వార్డు దేవేందర్ నాయకులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాగుల భూమయ్య వెంకటేష్ గుప్తా, కురుమ లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 04 :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల అనుసరించి " ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొల్చారం నందు వైద్య శిబిరము నిర్వహించారు. వైద్య శిబిరానికి వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు 1 డాక్టర్ శ్రేయ గైనకాలజిస్ట్,2. డాక్టర్ వైష్ణవి పిల్లల వైద్య నిపుణురాలు, డాక్టర్ రవళి కంటి నిపుణురాలు, డాక్టర్ వర్ష ఆర్థోపెడిక్ , డాక్టర్ రాఘవేందర్ జనరల్ ఫిజీషియన్ , డాక్టర్ రాజశేఖర్ డెంటల్ ఆసుపత్రి కి విచ్చేసి మన ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలను అందర్నీ పరీక్షించి అందించారు.ల్యాబ్ పరీక్షలు కూడా చేయించారు.అదేవిధంగా ఎవరికైనా ఇంకా సమస్యలు ఉంటే జిజి హెచ్ మెదక్ కు రిఫరల్ చేయడం జరిగిందన్నారు. చూపించుకున్న పేషంట్ల సంఖ్య 215 మందిని చూడడం జరిగిందన్నారు.అదేవిధంగా క్యాంపును ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్



సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమేష్ , ఎస్ మదన్మోహన్ ఎం పి హెచ్ ఇ ఓ సూపర్వైజర్స్ మార్తా,యేసుమని, శాంతి కుమార్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

**అందోలు, మార్చి11, (ప్రజాజ్యోతి):** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ నీటి




సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పట్టణ పురపాలక సంఘ కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. రాయిపహాడ్ వద్ద 450 డయా పైప్ లైన్ రిపేర్ ఇంకా పూర్తి కానందున అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో గత రెండు రోజులుగా పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, కాగా నేడు 12.03.2026 కూడా మిషన్ భగీరథ నీటి సరఫరా జరగదని అన్నారు. పట్టణ ప్రజలకు తాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉ విషయంలో పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

## హోం వర్క్ చేయలేదని స్టూడెంట్స్ ను చితకబాదిన HOD

సంగారెడ్డి జిల్లా..హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ శివారులోని రత్నపురి ఇనిస్టిట్యూట్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. హోం వర్క్ చేయలేదన్న కారణంతో 15 మంది పాలిటెక్నిక్ విద్యార్థులను **HOD** శివారెడ్డి విచక్షణారహితంగా కొట్టారు. ఈ దాడిలో విద్యార్థుల కాళ్లకు గాయాలయ్యాయి.ఘాణ శివారెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.





# పాఠశాల పరిధిలో మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు

### జిల్లా అదనపు ఎస్ పి యస్ మహీందర్ హెచ్చరిక

**హేవెలిఘూపూర్ ప్రజాజ్యోతి మార్చి 11:**
పాఠశాల ఆవరణలో మత్తు పదార్థాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యాలు తీసుకుంటామని అదనపు ఎస్ మహీందర్ హెచ్చరించారు.బుధవారం హవెలిఘూపూర్ లోని మెదక్ జిల్లా డైట్ కళాశాలలో జిల్లా విద్యా సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో ఒరియాంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. కాగా ఎంపిక చేయబడిన 15 ప్రభుత్వ,5 ప్రైవేట్ పాఠశాలనుండి 60 మంది విధార్థులు పాల్గొనగా ఇట్టి కార్యకమానికి జిల్లా అడిషనల్ ఎస్పీ ముఖ్య అతిధిగా విచ్చేశి మాట్లాడారు.డిస్టిక్ లెవెల్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆన్ డ్రగ్ అబ్యూస్ ఫర్ ప్రహరీ క్లబ్ స్టూడెంట్ మెంబర్స్ కొరకు మెదక్ జిల్లా డైట్ కళాశాల హవేలీ ఘనాపూర్ యందు జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎంపిక చేయబడిన 15 ప్రభుత్వ మరియు ఐదు ప్రైవేటు పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నగా ముఖ్య అతిథిగా అదనపు ఎస్పీ విచ్చేసి మాట్లాడారు ప్రహరీ క్లబ్ ని ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని, పాఠశాల 100 మీటర్ల పరిధి లోపల ఎవరు కూడా మత్తు పదార్థాలు విక్రయించకూడదని అలా ఎవరైనా విక్రయించినట్లు యితే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఇలా సమాచారం ఇచ్చినటువంటి వ్యక్తుల వివరాలు ఎవరికీ తెలియని తెలిపారు.సిసిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ



ఈగల్ ఫోర్స్/ నార్కోటిక్స్ విభాగం గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేయడం జరిగింది. గంజాయి గానీ కల్తీకల్లు గానీ ఇతరత్రా మత్తుపదార్థాలు, విద్యార్థుల ఆలోచన విధానాన్ని ఏ విధంగా ప్రభావం చూపెడుతున్నది, విద్యార్థులు వ్యసన పదార్థాలైన మత్తు పదార్థాలకు బానిసలవుతూ జీవితం ఎలా నాశనం చేసుకుంటున్నారని వివరించారు. కార్యక్రమానికి విచ్చేసిన అందరి చేత అంటి డ్రగ్ ప్లేడ్జి చేయించడం జరిగింది. సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి , అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ నవీన్ పాల్గొన్నారు.జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజు కార్యక్రమాన్ని కోఆర్డినేట్ చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ప్రభాకర్,పుష్ప వేణి మరియు రేణుకాదేవిలు వ్యవహరించారు.

# సర్పంచ్ సునితమ్మ కానకల పరంపర

### -గ్రామ ఆడబిడ్డ పెళ్లికి కానుకగా రూ. 6116లతో పాటు పట్టు చీర -హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**అందోలు, మార్చి11, (ప్రజాజ్యోతి):**
అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ సునీతమ్మ కానుకల పరంపర కొనసాగుతోంది. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్ళ సందర్భంగా సర్పంచ్ సునీతమ్మ పెళ్ళికానుకను అందజేస్తున్నారు. అందులో భాగంగా గురువారం జరిగే చాకలి ప్రభు యాదమ్మ ల కూతురు శిరీష పెళ్లికి కానుకగా రూ.6116/- లతో పాటు పట్టు చీరను బుధవారం సాయంత్రం అందజేసారు. కాగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీకి కట్టుబడి సంక్షేమ పథకాల అమలు కోసం సొంత నిధులు ఖర్చు చేస్తుండడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ పదవి కాలం మొదలైన రెండు నెలల్లోనే హామీల అమలు కోసం రూ. 1,00,000 ఖర్చు చేయడం గమనార్హం. కార్యక్రమంలో సర్పంచ్ సునీత మహిపాల్, వార్డు మెంబర్లు లక్ష్మీ సదానందం,



మోహన్, రమాదేవి దుర్గయ్య, నాయకులు మొరబోయిన క్రిష్ణ, తలారి బాలయ్య, నర్సింలు, ఈశ్వరయ్య, దత్తు, భూమయ్య, శ్రీనివాస్, దుర్గయ్య, నాగభూషణం, యాదయ్య, టి.దుర్గయ్య, మొగులయ్య, మహేష్, ఆశయ్య, మచ్చెందర్ తదితరులు పాల్గొన్నారు.

# గురు శిష్యుల బంధం విడదీయరానిది

### బాలికల పాఠశాలలో ఘనంగా వీడ్కోలు జ్ఞాపకాల స్మరిస్తూ కంట నీరు పెట్టిన విద్యార్థినిలు

**నారాయణఖేడ్ మర్చి 11 (ప్రజా జ్యోతి) :**
గురు శిష్యుల బంధం విడదీయరానిది దని, బాలికల పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. వీడ్కోలు జ్ఞాపకాల స్మరిస్తూ విద్యార్థినిలు కంట నీరు పెట్టి గురువుల సేవలు గుర్తిస్తూ ఇక మీకు సెలవు అంటూ మీరు అందించిన సేవలు జీవితంలో మర్చిపోలేని స్మరించుకుంటూ విద్యార్థినిలు ఈ సంవత్సరశీ ముగుస్తునందున,10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నందున బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు,ఉపన్యాసాలు,కవితలు అందరిని అలరించాయి.స్వయం పాలన రోజు ఉన్నత అధికారుల పాత్రలు పోషించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదవరెడ్డిలు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరికి బాల్యం తిరిగిరానిదని,పాఠశాల





వయస్సులో లభించే స్నేహం జీవితాంతం ఉంటుందని,పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలి అన్నారు.పదవ తరగతి విద్యార్థినులు పాఠశాలను, ఉపాధ్యాయులను వదిలి వెళ్తున్నందున దుఃఖం ఆపుకోలేక ఉపాధ్యాయులను పట్టుకొని బోరున ఏడ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమయ్య, మల్లేశం, రాజప్ప,పాషామియా,వెంకటేశం, శ్రీకాంత్,అలివేలు, శశికళ, అనురాధ, భాగ్యమ్మ, జ్ఞానమంజరి, కవిత, నిర్మల, సౌమ్య, అనిత, శ్రీలత, గౌరమ్మ, పెంటమ్మ,సామ్కి పుత్లబాయ్, అస్ర మహమ్మదీ,సమ్రీన్, సుజాత, సబితా, దివ్య, రాధిక, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# 102 వాహన సేవలు గర్భిణీలకు ఒక వరం



**జహీరాబాద్, మార్చ్ 11(ప్రజా జ్యోతి న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీల సౌకర్యార్థం ప్రభుత్వ ఆసుపత్రులకు సురక్షితంగా చేరవేసేందుకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో 102 సేవలు చాలా బాగున్నాయని ప్రజలు, గర్భిణీలు తెలుపుతున్నారు. జహీరాబాద్, న్యాల్కల్, మొగుడంపల్లి, కోహీర్, ఝరాసంగం, రాయికోడ్ మండలాలలో 102 సేవలు కొనసాగుతున్నాయి. నిత్యం 102 పైలెట్స్ వారికి వచ్చే తక్కువ జీతంతో వారి కుటుంబాని నెట్టుకు వస్తూ, మరో పక్క 102 వాహనంతో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 102 వాహనంలో నిత్యం వివిధ గ్రామాల నుండి పదుల సంఖ్యలో గర్భిణీలను జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుకొని వచ్చి గర్భిణీలకు చికిత్స అనంతరం వారి స్వగ్రామాలకు సురక్షితంగా 102 పైలెట్స్ చేరుస్తున్నారు.102 పైలెట్ సేవలను ప్రభుత్వం గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు .బుధవారం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లోని 102 వాహనాలను ప్రోగ్రాం మేనేజర్ సంపత్, జిల్లా ఇంచార్జ్ హుస్సేన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో 102 పలు రికార్డ్ లను తనిఖీ చేసినట్లు ప్రోగ్రాం మేనేజర్ సంపత్ తెలిపారు. అనంతరం ప్రోగ్రాం మేనేజర్ మాట్లాడుతూ 102 పైలెట్స్ ఎప్పటికీ రోగులకు అందుబాటులో ఉండా లని, గర్భిణీల వివరాలు ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ 102 వాహనదారుల పైలెట్స్ పాల్గొన్నారు.

# కవిత్వం రాసే స్థాయికి ఎదగడం అత్యంత సంతోషం

### వెలుగు రేఖలుపుస్తకావిష్కరణ లో

### డిఈఓ విజయలక్ష్మి విద్యార్థులకు వీడ్కోలు

**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 11 :**
విద్యార్థులు చదవడమే కాకుండా కవిత్వం రాసే స్థాయికి ఎదగడం అత్యంత సంతోషమని జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి వారిని అభినందించారు. బుధవారం జడ్పీహెచ్ఎస్ రంగంపేటలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంకు డిఈఓ హాజరై విద్యార్థులు రచించిన “వెలుగు రేఖలు” కవితా సంకలనం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు చదవడం కష్టమయిపోతున్న కాలంలో కవిత్వం రాసే స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో కొల్చారం ఎంఈఓ ఉమారాణి , గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్,గ్రామ ప్రముఖులు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# వేసవికాలంలో గరిబోళ్ల సంజీవని
## ఉదయాన్నే ఒక్క గ్లాస్ బార్లీ తీసుకుంటే మీ శరీరంలో జరిగేది ఇదే






**కల్హే ర్. 11.మార్చి. ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతి పల్లెలో రోజు ఉదయాన్నే బార్లీని సేమిస్తుంటారు కారణం ఈ వేసవిలో చల్లదనం మరో ఆరోగ్యానికి సంజీవిని. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక మహారాష్ట్ర సరిహద్దులో ఉండడం వలన చాలావరకు ప్రతి గ్రామీణ పల్లెలో ప్రతి ఒక్కరూ బార్లీ సేవానాన్ని సేవిస్తుంటారు. బార్లీ యొక్క ఉపయోగాలు. వాడే విధానం ఎంత మోతాదులో తీసుకోవాలి ఎవరెవరు తీసుకోవాలి ఎందుకు తీసుకోవాలి వంటి అంశాలను పూర్తిగా అవగాహన కలిగి ఉన్న గ్రామీణ లకు తెలుసు అందుకొరకే బార్లిని వేసవికాలం యొక్క సంజీవిని అని గ్రామీణ ప్రాంతం వాళ్లు తెలుపుతుంటారు. :బార్లీ తీసుకోవడం శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. బార్లీ అనేది అనేక పోషకాలను కలిగి ఉన్న ధాన్యం. బార్లీని తరచుగా తీసుకోకపోయినా, ఎండాకాలంలో బార్లీ నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.: బార్లీలో ఇనుము, భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం, ఫోలేట్, నియాసిన్, విటమిన్లు, సోడియం, పొటాషియం, మాంగనీస్, ప్రోటీన్, శక్తి, రాగి, జింక్ మొదలైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. దీనిని గరిబోళ్ల సంజీవని.. లేదా.. పానీయంగా పేర్కొంటారు. ఎందుకంటే ఇది తక్కువ ఖర్చుతో కూడిన, అత్యంత పోషకమైన ఆరోగ్య పానీయం. ఇది శరీరానికి చలువ చేయడంతోపాటు.. పలు అనారోగ్య సమస్యలకు నివారణిగా పనిచేస్తుంది.బార్లీ నీరు తాగడం వల్ల శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది రుచికరంగా కూడా ఉంటుంది. ఇది పేగు ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు బార్లీ నీటిని తమ ఆహారంలో చేర్చుకోవచ్చు.బార్లీ నీరు తాగడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. మీకు కూడా అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటే, మీరు ఈ ఆరోగ్యకరమైన నీటిని క్రమం తప్పకుండా తాగవచ్చు.మహిళలు తరచుగా మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లతో బాధపడుతుంటారు. బార్లీ నీరు తాగడం వల్ల ఖు×లు మరియు ఇతర మూత్ర సమస్యలను నివారించవచ్చు..ఇది మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా చాలా ఆరోగ్యకరమైన పానీయం. బార్లీ నీరు తాగడం వల్ల మూత్రపిండాల సమస్యలు నివారిస్తుంది. ఇంకా మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.బార్లీ నీటిని ఎలా తయారు చేయాలి: కొంచెం బార్లీని లేదా మూడు నాలుగు స్పూన్ల బార్లీ పొడిని తీసుకొని ఒక పెద్ద గిన్నెలో వేసి దానిలో నీళ్లు పోసి.. 7-8 నిమిషాలు ఉడకబెట్టండి. మరిగిన తర్వాత గ్యాస్ ఆఫ్ చేయండి.. అనంతరం ఒక కప్పులోకి వడకట్టి, నిమ్మరసం వేసుకుని తాగండి.. ఇంకా.. వేడిగా ఉన్నప్పుడు కూడా డీటాక్స్ నీటిని టీ లాగా నెమ్మదిగా తాగవచ్చు. అధిక మొత్తము సేవించడం వలన ఆరోగ్యానికి పై చెడు ప్రభావాలు కూడా వస్తాయి గా ఉన్న తక్కువ మోదాలలో ఉపయోగించడం మంచిది ప్రతి ఒక్కరు సరియైన సూచనలు సలహాలు మేరకు ఏదైనా అవసరాన్ని బట్టి ఉపయోగించడం మంచిదని వైద్యులు సలహాలు ఇస్తున్నారు కావున తూచా తప్పకుండా సలహాలను పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వడదెబ్బ నుంచి తట్టుకోవడానికి సరైన సూచనలు అనుకరించి ఎండలో వెళ్లేటప్పుడు గొడుగును గాని దుస్తులు తెల్లటి వి ధరించి ఉదయం గాని సాయంత్రం అనే ప్రయాణం చేయడం మంచిదని తెలుపుచున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు అభివృద్ధి

- గతంలో నాయకుల ఇల్లు పెరిగాయి పేదలకు మిగిలింది పేదరికము
- కొత్త పేదలకు ఇండ్లు, రెవెన్యూ డివిజన్ తూతూ మంత్రం గతం నేడు దానిని అధికారికంగా చేస్తాం
- మంచి నీరు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి ఆర్థిక సాయం
- మహంకాళి మాతను దర్శించుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు- గుడిలో ప్రత్యేక పూజలు పూజారుల దీవెనలు





**రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 11ః**

గత ప్రభుత్వం పేదలకు ఇల్లు కనీసం ఇవ్వకుండా నాయకులే తమ తమ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల కోసం ప్రత్యేకంగా ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాకుండా వారికి అన్ని విధాల సహకరిస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు ఆయన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీలో అనేక సమస్యలపై కౌన్సిలర్లతో అధికారులతో చర్చ జరిపారు ముఖ్యంగా తాగునీరు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను అది నీకరించడానికి ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు గత ప్రభుత్వంలో తూతూ మంత్రంగా రెవిన్యూ డివిజన్ ప్రకటించి దానివల్ల కనీసం ప్రజలకు ఏమాత్రం కూడా పనిచేయకుండా నిస్తేజంగా ఉన్నదని అన్నారు కానీ తమాయంలో త్వరలోనే రెవిన్యూ డివిజన్ ను అధికారులతో నింపి అన్ని పనులు జరిగేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రామాయంపేట మున్సిపల్ అభివృద్ధికి అన్ని సౌకర్యాలు కలిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తేవడం జరుగుతుందని ఆయన అన్నారు అంతకుముందు ఆయన రామాయంపేట అమ్మోరు తల్లి మహంకాళి మాటను దర్శించుకున్నారు ఈ సందర్భంగా పూజారులు ధర్మకర్తలు అతనికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం పూజారి చేత ఆశీర్వచనాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు రోహిత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ గాజవాడ లావణ్య నాగరాజు వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్ తో పాటు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ప్రత్యేక కార్యక్రమానికి 12 మంది కౌన్సిలర్లు హాజరు సమస్యల ను చర్చించారు ఈ కార్యక్రమంలో వార్డుల వారీగా రెండో వార్డ్ ప్రవీణ్ కుమార్ మూడో వార్డ్ రవి నాయక్ నాలుగో వార్డ్ బిర్యం సప్న ఐదో వార్డ్ చౌదరి చరిత ఆరో వార్డ్ పొట్టి సందీప్ ఏడో వార్డ్ గజవాడ నాగరాజు ఎనిమిదో వార్డ్ జంగంపల్లి శంకర్ గౌడ్ 9వ వార్డు దేవుని రంజిత్ పదో వార్డ్ మద్దెల మాధవి 11వ వార్డు డాకిశ్యామల స్వామి 12వ వార్డు పోచమ్మల నవనీత గణేష్ పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక అంశాల పై పట్టు సాధించాలి
### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 11 :** మహిళలకు ఆర్థిక అంశాలపై పట్టు రావడం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ , ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన ద్వారా కలెక్టర్ ఈ కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడు తూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించి స్వయం సమృద్ధిని సాధించవచ్చని తెలిపారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, రుణ సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా బలపర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగిఆర్థికస్వతంత్రంసాధించాలని పిలుపునిచ్చారు.నర్సాపూర్ ఏం ఎల్ ఏ సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..మహిళకు,పురుషులకు గతంలో చాలా వ్యత్యాసాలు ఉండేవని, ఓటు హక్కు కూడా లేదని, వీటిపై చాలామంది మహిళల పోరాటం వల్ల మహిళలకు హక్కులు కల్పించబడ్డాయన్నారు. గతంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా ఉండి పురుషులకు మహిళల హక్కుపై అవగాహన కల్పించినట్లు గుర్తు చేశారు.మహిళలు బలహీనులు కాదు ,బలవంతులన్నారు. మహిళలు అవకాశాలను అందింపుచ్చుకోవాలన్నారు. మహిళలకు నమ్మకం, ఆత్మవిశ్వాసం ముఖ్యమ న్నారు.మహిళలకు మహిళాచట్టాల పై అవగాహన కల్గి ఉండాలన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..మహిళల సాధికారత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళలకు శాలువ,మెమెంటో తో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మి డి డబ్ల్యు హేమ భార్గవి,జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, షెడ్యూల్ కులాల నిర్వహణ అధికారి, విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్ , కార్యదర్శి రాజ్ కుమార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రజా ప్రతినిధులు మహిళలు మహిళ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# జిల్లా నూతన కలెక్టర్ ను కలిసిన
### గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 11 :** మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమా సింగ్ ను బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై సుదీర్ఘంగా వారిరువురు చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ ను సుహాసిని రెడ్డి కోరారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని వారు ఆకాంక్షించారు.



# స్వశక్తితోనే మహిళా సాధికారిత

**- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**







**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 11 :**
స్వశక్తితోనే మహిళా సాధికారిత సాధ్యమవు తుందని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ టీఎన్జీవో సంఘం సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ప్రసంగించారు. మహిళలు ప్రశ్నించే తత్వం అలవర్చుకో వాలన్నారు. ఆర్థిక అభివృద్ధిలో మహిళల క్రియాశీలక పాత్ర కుటుంబ అభివృద్ధికి దోహదపడు తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక నూతన చట్టాలను అమలు చేస్తుందని, మహిళా సంఘ సమావేశాల ద్వారా వారికి అవగాహన కల్పించి మహిళల సంరక్షణకు పాటుపడుతున్నాయన్నారు. సమాజ అవసరాలకను గుణంగా సంపూర్ణ నిర్మాణాత్మక శక్తిగా ఎదిగి ఆర్థికంగా, సామాజికంగా మరియు రాజకీయంగా అభివృద్ధి చెందినప్పుడే మహిళా సాధికరిత సాధ్యమవుతుంద న్నారు. సావిత్రిబాయి పూలే లాంటి మహనీయురాలతో స్ఫూర్తి పొంది ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి మహిళా జిల్లా అధికారులను ఉద్యోగులను శాలువా మేమొంటోలతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు విద్యార్థినీలు మరియు ఫౌండేషన్ వారు చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్, నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్లు కానుగు రాధిక రాజ్, లక్ష్మీ రాజు యాదవ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి డబ్ల్యు ఓ హేమా భార్గవి, జిల్లా అధికారులు విజయలక్ష్మి, మాధవి, నీలిమ, శ్రీనివాసరావు, టీజీవో అధ్యక్షులు విటల్, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, జిల్లా సహా అధ్యక్షులు ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు ఫజలుద్దీన్, రఘునాథ్ రావు, లీల, సంయుక్త కార్యదర్శి రాధా, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు కాయితి సంతోష్ సహా అధ్యక్షుడు శ్రీకాంత్, సిడిపిఓలు స్వరూప, వెంకటరమణ, అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి, డి ఎఫ్ ఆర్ వో గీత, ఫిజికల్ డిజబుల్ అసోసియేషన్ బాధ్యులు శ్రీదేవి, క్లాస్ ఫోర్త్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, రిజ్వాన్ అలీ, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల, మెప్మా సునీత, మెదక్ పట్టణ మహిళా కౌన్సిల్ సభ్యులు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.




# వీడిన ఏడుపాయల శివారులో మహిళ హత్య మిస్టరీ








వేరే వ్యక్తితో తిరుగుతుందన్న అనుమానంతో ప్రియుడు కర్రతో కొట్టి హత్య చేసినట్లు మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ వెల్లడించారు.

**మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా ఏడుపాయల శివారులో జరిగిన మహిళ హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. వేరే వ్యక్తితో తిరుగుతుందన్న అనుమానంతో ప్రియుడు కర్రతో కొట్టి హత్య చేసినట్లు మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ వెల్లడించారు. మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఆయన కేసు వివరాలను వెల్లడించారు. పాపన్నపేట మండలం కొండపాక గ్రామానికి చెందిన బ్యాగరి సులోచన (35) భర్త మరణించడంతో మెదక్ కూలీ అడ్డకు వచ్చి ఉపాధి కోసం కూలీ పనులు చేసేది. ఈ క్రమంలో మేస్త్రీ పని చేసే రామాయంపేటకు చెందిన రాజుతో పరిచయం ఏర్పడి, ఇద్దరి మధ్య కొంతకాలంగా సంబంధం కొనసాగుతోంది. సులోచనకు రాజు కొన్ని బంగారు ఆభరణాలు కూడా ఇచ్చినట్లు తెలిపారు. అయితే సులోచన వేరే వ్యక్తితో తిరుగుతుందన్న అనుమానం రాజుకు కలిగింది. సోమవారం రామాయంపేటకు చెందిన బూలితో కలిసి రాజు సులోచనను మోటార్ బైక్పై ఎక్కించుకుని ఏడుపాయల శివారులోని చెరువు గుట్టకు తీసుకెళ్లాడు.

**వీడిన మిస్టరీ:** అక్కడ ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, ముందే ప్రణాళికతో ఉన్న రాజు కర్రతో గట్టిగా కొట్టడంతో సులోచన కిందపడిపోయి మృతి చెందింది. అనంతరం ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకుని ఇద్దరూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఏడుపాయల శివారులో గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు గుర్తించిన స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ విషయం రూరల్ సీఐ జార్జ్కు తెలియజేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టగా మృతురాలు కొండపాకకు చెందిన సులోచనగా గుర్తించారు. అనంతరం దర్యాప్తులో రామాయంపేటకు చెందిన తాపీ మేస్త్రీ రాజు హత్య చేసినట్లు గుర్తించి అతడిని అదుపులోకి తీసుకున్నారు. రాజుకు సహకరించిన బూలిని కూడా అరెస్టు చేసి వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.

**24 గంటల్లో హత్య కేసు ఛేదన:** ఏడుపాయల శివారులో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు 24 గంటల్లో ఛేదించడం పై డీఎస్పీ అభినందించారు. గుర్తుతెలియని మహిళగా కేసు నమోదు చేసి మృతురాలిని గుర్తించి హత్య మిస్టరీని ఛేదించిన రూరల్ సీఐ జార్జ్, సీసీఎస్ సీఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్లను అభినందించారు.

# లక్ష్యసాధనలో విద్యార్థులు అలుపెరుగని పోరాటం చేయాలి

**-ఎగ్జామ్స్ పాడ్స్ పంపిణీ సందర్భంగా సర్పంచ్ జైపాల్ నాయక్**




**అందోలు, మార్చి11, (ప్రజాజ్యోతి):**
ఎంచుకున్న లక్ష్యం దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని, లక్ష్యసాధనలో అలుపెరుగని పోరాటం చేసినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు బొమ్మరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ అన్నారు. అందోలు నియోజకవర్గ పరిధిలోని చౌటకూర్ మండలం, బొమ్మరెడ్డి గూడెం ఎనిమిదో వార్డు సభ్యురాలు స్రవంతి గణపతిల ఆధ్వర్యంలో భూమ్ రెడ్డి వారి బాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఎగ్జామ్స్ ప్యాడ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. విద్యతోనే మంచి గుర్తింపు వస్తుందని, బాగా చదివి పదవ తరగతిలో మంచి మార్కులను సాధించాలని సూచించారు. 10/10 సాదించి గ్రామానికి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిని గోపాల్, విశ్రాంత జిల్లా అధికారులు కోల విట్టల్, గోవింద్ రావు, మెదక్ జిల్లా ఎక్సైజ్ డి టి ఎఫ్ సి ఐ గోపాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు నాయక్, బాల్సింగ్, మాజీ సర్పంచ్ మమత రఘునాయక్, వార్డు సభ్యులు గోపాల్, సుభాష్, మేనక గణేష్, విఘ్నేష్, బాబులాల్, శివాజీ, కిట్టు, ఉపాధ్యాయులు బాబ్య, విగేష్, రవిలు పాల్గొన్నారు.




# మహిళలు నిర్ణయాత్మకశక్తిగా మారాలి

**తొర్రూరు, మార్చి 11 ( ప్రజా జ్యోతి ):**
మహిళలు నిర్ణయాత్మక శక్తిగా ఎదగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సూర్ణం రామనరసయ్య ఆధ్వర్యంలో మహిళప్రతినిధులు శోభారాణి, ముడుపు సరిత, వజిన పల్లి శైలజ, బోనగిరి జ్యోతి లను శాలువాలతో సత్కరించారు. జూట్ బ్యాగులను పంపిణీ చేయడంతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూమహిళా సాధికారత సాధ్యం కావాలంటే సొంతంగా నిర్ణయాలు తీసుకుని ఉన్నత స్థానానికి వెళ్లాలన్నారు. ప్రతీ మహిళా చదువుకొని తన కాళ్ల మీద తాను నిలబడాలని సూచించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యం సాధ్యమవుతుందని వివరించారు.